

# చెట్లు కూలుతున్న వృక్షం

దాట్ల నారాయణమూర్తిరాజు

అంట్లు గిన్నెలన్నీ తోమేసి కందాయింటి అరుగు మీద పెట్టేసి 'సామాను తీసుకోండి బుచ్చప్ప గారూ' అని వంటలక్కని కేకేసింది మల్లి.

"సుబ్బరంగా తోవే—వా ఏమమ్మా అదీ వేసి. ఎక్కడైనా ంటూఅదీకనబడాలి మళ్ళీవేస్తానుఆ." సామానంతా లోనికి జేరవేస్తూ అన్నాదావిడ. ఆ మాటలేం విన్లేదు మల్లి. గబగబా వంటగది దగ్గర్నించి పెద్ద గది దగ్గర కొచ్చి తొంగి చూసింది. పెద్దమ్మగారు అక్కల్లే ు. పెద్ద గదికి ఆనుకుని ఉన్న చిన్న వరండా ంచి వచ్చి పూజామందిరం తలుపు రెక్క తెరిచి చూసింది. అక్కడా లేరు. 'ఎక్కడ కెళ్ళారబ్బా' అనుకుంటూ మేడ మీద కెళ్దామనుకుంటుండగా, మేడ మీదించి పెద్దయ్యగారికి భోజనం వడ్డించి వస్తున్నట్టున్నారు. దిగుతున్నారు పెద్దమ్మగారు.

"ఏమేవే పనైపోయిందటే."

"అయిపోయిందమ్మా" దారికి పక్కకి తప్పుక ా ఆవిడ వెనక నసుకుతూ నడుస్తూ అన్నాది మల్లి.

"మధ్యాహ్నం కొంచెం పెందలకడనే రా. వెళ్ళు" అన్నాావిడ. మామూలు రోజుల్లో వెళ్ళు అనగానే వెళ్ళి యేది. కానీ అవాళ వెళ్ళలేదు. పెద్దమ్మగారికి వినిబడనట్టు ఏదో గొణిగింది.

"ఏమిటే... మధ్యాహ్నం రావా..."

"అది కాదండమ్మగోరు... జీతం... డ...బ్బులు" మెకలు తిరిగిపోతూ అంది.

"మర్చేపోయానే... ఇస్తానన్నాను ... కదూ..." లోప గదిలో కెళ్ళారు పెద్దమ్మగారు.

మల్లి పనిలో చేరి రెన్నెళ్ళయింది. ఉదయాన్నే రావడం పేడ కలిపి కళ్ళాపు జల్లడం, ముగ్గులు పెట్టడం, అంట్లు గిన్నెలు సామాను తోమడం, గదులన్నీ తుడవడం, చిన్నమ్మాయి చిన్న కూతుర్ని ఎత్తుకోవడం... ఇవీ పనులు. ఉదయం కాఫీ ఇస్తారు. మధ్యాహ్నం భోజనం పెడ్తారు కానీ మల్లి తినదు. గిన్నెలో పెట్టుకుని ఇంటికి పట్టుకెళ్ళి పోతుంది. ఇక్కడ తను ఒక్కత్తీ తిన్నది, ఇంటికి పట్కెళ్తే ఇద్దరికి సరిపోతుంది. మొదటి నెల జీతం వెంటనే ఇచ్చేశారు. రెండోనెల పస్టు దాటి ఆరోజులైంది. అప్పటికీ రెండుసార్లు జ్ఞాపకం చేసింది.

తనకి ఇవాళ డబ్బులు కావాలి. ఎలాగోలాగ అడగా లనుకుంది. "ఇదిగో యే..." అమ్మగారు పది రూపాయలు తెచ్చి, ఎత్తి మల్లి చేతిలో వడేస్తూ మధ్యాహ్నం పెందలకడనే వస్తావా..." అన్నారు.

"అలాగే మ్మా..." ఉత్తినే ఇచ్చినంతగా మురిసిపోతూ వంట గది వేపు వచ్చింది మల్లి.

"ఇదిగో నీ గిన్నెలో అన్నం పెట్టాను... పట్టుకు పో" బుచ్చప్ప కేకేసింది.

పెద్దమ్మ గారిచ్చిన డబ్బుల్ని బొడ్డు దగ్గర లంగా మడతల్లో దోపుకుంటూ, అన్నం గిన్నె తీసుకుంటూ, 'వస్తానండమ్మ' అని వంటలక్కతో చెప్పి బయట కొచ్చింది.

మల్లికి ఇవాళ చాలా ఆనందంగా ఉంది.

ఒకప్పుడు బాగా బతికిన కుటుంబం చితికి చీలికలై పోయి ఆఖరికి మల్లి, మల్లి తమ్ముడు మిగిలారు. వాడికి పదేళ్ళు, మల్లికి ఈ ఏధ్య ఇరవై ఏళ్ళు నిండాయి.

—మల్లికి ఒక్కసారి అసహ్యకరమైన తండ్రి బతుకు గుర్తొచ్చింది. నిరంతరం బాధలు పడే తల్లి, పేరుకి ఉన్న అన్నయ్య గుర్తుకొచ్చారు. మల్లికి ఒక్కసారి ఇరవై ఏళ్ళ అనుభవం గుర్తుకొచ్చింది. తల్లి దండ్రుల ప్రేమకు నోచుకోని అనుభవం అది. ప్రేమంటే ఏమిటో తెలీని బతుకు. ఆ బతుకు నిండా చిక్కగా పేరుకున్న చీకటిలాంటి దరిద్రం. మురికి కాలువ కంపు లాంటి దరిద్రం. ఆ దరిద్రంలోనే పెరిగింది మల్లి.

తండ్రి!

తండ్రి కళ్ళల్లోకి చూస్తే భయమేసేది మల్లికి. ఆ కళ్ళు ఎర్రగా ఉండేవి. చింపిరి జుత్తు. సన్నంగా పొడవుగా ఆరడుగుల మనిషి. ఒక్కొక్కప్పుడు దూరం నుంచి చూస్తే భయం వేసేది. అతనెప్పుడూ మామూలుగా మాట్లాడి ఎరుగడు. ఎప్పుడూ బూతులే. ఆ బూతుల మధ్య పెరిగింది. ఎప్పుడూ తల్లిని చితకబాదే వాడు. తల్లి గుండె బాదుకుని ఏడ్చేది. ఏడ్చేడ్చి సొమ్మసిల్లి పోయే తల్లి ముఖం, క్రూరంగా అరుస్తూ చేతులూ కాళ్ళూ ఊపుకుంటూ, నడిచే తండ్రీ, ఎప్పుడో ఆరేడు వారాలకు ఆకస్మాత్తుగా కనిపించి, కనుమరుగయ్యే అన్న, మల్లికి వూహ తెల్సే సరికి తమ కుటుంబం అది.

బకోనేరు దక్షిణపు గట్టున ఓ పాతిక కమ్మ లిల్లు ఉండేవి. అందులో బ్రాహ్మణ చెరువు పక్కన ఉండేది మల్లి వాళ్ళ గుడిసె. మల్లి అందులోనే పుట్టింది. అందులోనే పెరిగింది.

ఆరోజు బాగా జ్ఞాపకం ఉంది. అప్పటికి మల్లికి పద్నాల్గేళ్ళు. సాయంత్రం. అప్పుడు చూస్తే అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలు బకోనేరు నీటి మీద అందంగా పడుతున్నాయని కుర్రకవులు వర్ణిస్తారు. దూరంగా స్మశానంలోని ఎర్రటి మంటల్ని చూస్తే ఇద్దరు సూర్యుళ్ళు అస్తమిస్తున్నారా అని అతిశయోక్తిగా ప్రకృతి వర్ణన చేసే వాళ్ళు రాసుకోవచ్చు. కోనేరు నీటి మీద

తాజా వార్తలకు

## ఆంధ్రప్రభ దిన-పత్రిక

చదవండి

## ఉచిత బహుమతి

నూతన సంవత్సరమునకు ఆకర్షణీయమైన క్యాలెండరు

రామతీర్థ బ్రాహ్మీ ఆయిల్ ఒక పెద్ద సైజు సీసా, లేక రెండు చిన్న సైజు సీసాలు కొను ప్రతివారికి ఒక అందమైన, ఆకర్షణీయమైన నూతన సంవత్సరపు క్యాలెండరు ఉచితముగ బహూకరించబడును. మీకు కావలసిన సీసాలను మీ సమీపమున ఉన్న స్టోరులో కొనుక్కొని మా ఉచిత బహుమతిని పొందండి.

ప్రకటించినవారు:—శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్ (సెంట్రల్ రైల్వే), బొంబాయి 400 014.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు!

మీ అందాన్ని పెంపొందించుటకు
ఆకర్షణీయమైన జెమిని మార్కు
లుంగీలను చేతిరుమాళ్లను నూతనమైన
ప్రింటెడ్ లుంగీలను వాడండి



THREE HORSE
GEMINI LUNGI CO.
MADRAS-1



అన్నకిళి • సినిప్రియ
భద్రకాళి • సిద్ధార్థ
మొదలైన నూతన
డిజైన్లు తయారించు చున్నాము

KARUNAA

జెమిని లుంగీ కంపెని
80, రామస్వామి వీధి, మన్నడి, మద్రాసు 600 001


గుడిసెల నీడ, కాశ్మీరులో డాల్ లేక్ దగ్గరవున్న పడవల నీడల్లాగా ఉందని నేమా, వీరాకూ అందరూ అనుకోవచ్చు. ఆ కోనేరుకి అవతల పక్కన ఉన్న ఆంజనేయ స్వామి గుళ్లోంచి వినిపించే గంటలు వినాకూ, నాకూ, ఆ మేడ మీదుంచి వచ్చి పోయే అబ్బాయిల్ని అదే పనిగా చూసే అమ్మాయిలకీ అను పూర్వ నాదంగా వినబడొచ్చు.

కానీ అక్కడే ఆ కోనేరుకి అనుకుని ఉన్న గుడిసె ముందు నులక మంచమ్మీద కూర్చున్న మల్లికి మాత్రం కోనేరు పెద్ద భూతంలాగా ఉంది. ఆ సమయంలో ఆ అమ్మాయి కళ్లల్లోంచి కారే కన్నీళ్లు అతిశయోక్తితో చెప్పుకోవాలంటే కోనేట్లో మెరిసే నీళ్లలాగా ఎంచక్కగా ఉన్నాయి.

తెల్లటి కోల ముఖం. ముఖానికి గుండ్రటి కళ్ళు. ఆ కళ్ళల్లో పసి తనం పోని చూపులు. ఆ చూపుల్లో కనబడకుండా ...ంటే ఎందుకు పుట్టించావురా భగవంతుడా అనే ... దిగినా గుండె మీద గుడ్డ కప్పుకోడానికి ... దరిద్రం బ్రతుకు...

—లోన గుడిసెలో తల్లి తండ్రి మధ్య జరుగుతున్న రగడ వింటోంది మల్లి!.

"నే న్చెప్పిన మాట వింటావా.. లేదా..." తండ్రి గొంతు. తండ్రి తాగిన సారా వాసన గుప్పుమంటోంది.

"ఇవ్వను... ఇవ్వను... నా బతుకు తగలెట్టావు... దాని బతుకు మంటెట్టడానికి సూస్తున్నావు. నీ బతుకు తగలడ... నీ నోరు పడిపోను... నువ్వు కాట్లోకి పోయినా బావుణ్ణు... ఆ పైడి తల్లమ్మ తల్లి నిన్ను తీసుకెళ్ళి పోతే పోయినా ఉందును..." తల్లి రాక్షసిలా అరుస్తోంది. రోజూ అలవాటే. తండ్రి తాగిరావడం, తిన్నా తాక్కున డబ్బులు ఇవ్వలేదని తల్లి తిట్టడం, కోపంతో తల్లిని తండ్రి బాదడం, అర్ధరాత్రి దాటిందాకా తల్లి మొర్రో మని గుండె బాదుకుని ఏడ్వడం, గంట తరవాత మళ్ళీ గుడిసెలోంచి నవ్వులు... మళ్ళీ అకస్మాత్తుగా కేకలు, గోల... గుభేల్మని గుద్దులు... చంపేస్తున్నాడ్రా నాయనో..." తల్లి బయట కొచ్చి తన పక్కలో కూలబడ్డం అలవాటే.

దట్టమైన చీకటి దుట్టూ వర్షంలా కమ్ముకొచ్చింది. ఆ చీకటికీ మాటలొస్తే, మల్లిని ఓదార్చునేమో. దూరంగా ఆంజనేయస్వామి కోవెల్లో గణగణ గంటలు వింటుంటే భయం వేసింది మల్లికి. ఎందుకో ఆ గంటలు వింటుంటే 'గంటల్రాతి' జ్ఞాపకం వచ్చింది. 'గుడిగ్గా' అరుగు మీద జరుగుతున్న హరికథ అస్పష్టంగా వినిపిస్తోంది. జనం, జనం. అక్కడ కెళ్ళాలని, కూర్చోవాలనిపించింది. కానీ కాళ్ళు కదలలేక పోయాయి.

ఆకలి. ఉదయం తిన్న గంజీ అన్నం. అంతే. తల్లి, తండ్రి కొట్లాడుకుంటూనే ఉన్నారు. దాని సారాంశం మల్లికి కొంచెం, కొంచెం అర్థమవుతోంది.

"నువ్వు అప్పసెప్పు... ఎంత సెప్పు... ప్రపంచమంతా మడి గట్టుకుని బతుకుతున్నదనుకుంటున్నావేటే... బయట నీతి కపుర్లు సెప్పిన నాయనా

శ్యందరగా... నీకూ నాకూ తెలీకుండా అలా వాడికి అది పెళ్ళీళ్ళీ, పెళ్ళాళ్ళీ తాయిస్తున్నాళ్ళే—ఈ సిటం సూసలేకే... సూశీడు సీకట్టి ఏళ్ళాడు. ఆడికి నా సమస్కారం. అంటేత ఓపి వృద్ధి పంజా వేసెస్తుంది జాగ్రత్తగినాకో... ఒయాసుతో ఉన్న గుంట పెరలచ్చే వదాలిప్పడానికి దాన్నగ్గర మంత్రాళ్ళేవు. మాయల్లేవు. అందేత దాని పయసుంది. ఇది ఇసాటి వరాలు. ఇదేదో తప్పు గిప్పు కాదే. దరమం. కలియుగ దరమం. అట్టా మేసున్నోడి బొట్టె వంటికి తిమ్మిరెక్కి పాలేర్లతో పోళీ అప్పు నేడేటు... బుద్ధిగా సదూకోయే గుంటా అంటే ఆ కాలేజీ అమాయి సేసే పనేటు... ఒరే రిక్షా అబ్బీ... కాలేజీకాడు కునవెళ్ళాల్సింది. మగ కాలేజీ కుర్రాళ్ళ సెక్రటీ లాక్కీకంటే. నా కెరికేనే. ఇలా టివి సచ్చులు సూసా స్నేను. మరి కడుపు కుంట కోసం పడుపు వృత్తి చేస్తే తప్పా... ఇవాళ ఒక బేరమొచ్చింది. అప్పాధికారి కొడుకు. ఆడు కొత్తగా దిలిజైన గుంటలంటే పడి సస్తాడు. ఆడికి ఎవళ్ళో ఒకళ్ళ నూపెట్టాలా... మన 'సేత వాన్సు కొట్టేస్తే వేలే... రెండేలు... రేపు మళ్ళీ సూసుకోతే. పను."

నథుంగా నవ్వి చెప్పున్నాడు తండ్రి. తల్లి ఒక్కసారి నాలో చిలిసిన రబ్బరు తిత్తిలా అయిపోయింది.

"అది కాదు. పెద్ద మనిషయ్యి నారం కాలేదని." డబ్బు బహా ప్రవాహమైంది. దానికి ప్రాణం లేకపోయినా మనుషుల్ని దంపుతుంది. వాళ్ళాడకేత పోయినా మనిషిని తిట్టిస్తుంది; కొట్టిస్తుంది. విన్నాలు తెప్పిస్తుంది. సన్మానాలు చేయిస్తుంది. హాకిరీలు చేయిస్తుంది. లాలూచీలు పెట్టిస్తుంది.

"శ్రీమన్నారాయణ గోవిందో హరి..." గుడిగా దగ్గర హరిదాసు గొంతెత్తి అరుస్తున్నాడు. మల్లికి ఒక్కసారి కళ్ళంట నీళ్ళొచ్చాయి. 'తండ్రి తనని ఎక్కడికో తీసికెళ్తాడు. తీసికెళ్ళి రెండువేలకి అమ్మేస్తాడు' అని అర్థమైంది.

అంతట్లో తండ్రి బయటకొచ్చాడు.

'మల్లీ' అని పిల్చాడు. తండ్రి నోటంట అలాంటి మెత్తని పిలుపు వినడం అదే మొట్ట మొదట.

"ఆఁ" అని అంది.

"ఇదిగో ఇది తిను." కాగితం పొట్లం విప్పి, పీవెండి పళ్ళెంలో పెట్టి ఇచ్చాడు.

"బిర్యానీ..."

"తిను... తిను...తినమ్మా...తిను—ఆకలి హాదలి పోవాల... తిను."

తింది. తినేసి చెయ్యి కడుక్కొని లోనికెళ్ళింది. తల్లి ఏడుస్తోంది. ఎందుకేడుస్తోందో మల్లికి అర్థం గాలేదు. 'అమ్మా' అని పిలవబోయింది. అంతట్లో తండ్రొచ్చి రెక్కపట్టుకుని "జాత్తా, అయ్యి దువ్వుకుని, బొట్టూ, కాటుకా దిద్దుకో: అల్లారోజు పైడి తల్లమ్మ పండక్కి కొన్న సీర కట్టుకో..." అన్నాడు.

మసక చీకట్లో బుడ్డి దీపం ముందు మల్లి జాత్తు దువ్వుకుంది. బొట్టూ కాటుకా దిద్దుకుంది. అల్లారోజు పైడి తల్లమ్మ పండుక్కి కొన్న చీర కట్టుకుని ముద్ద బంతి పువ్వులా

# ఏమయ్యా సూర్యుడూ!

## డా॥ సి. నారాయణరెడ్డి

ఏమయ్యా సూర్యుడూ!
ఏమిటీ నీ సంగతి.
అదుగో ఆ గడిలో మెరుస్తావు
అక్షరాలనంత తెలుపుతో
ఇదిగో ఈ బిడను కదుస్తావు
ఏవగింపుకునేంత నలుపుతో.
కర్మసాక్షివట నువ్వు
కమలాప్తుడివట నువ్వు.
కర్మల్నీ కిములాలీ
గతం బురదలో ఉంచేసి;
దిక్కులనే ప్రతిఫలించే
దృక్పథాలను తూచేసి;
పాలేజ సరిచేసుకో.
పనికిని సమున్నించుకో
నలుపూ తెలుపూ తేడాలేని
సమవర్ణం సంపాదించుకో ★

తయారైంది.

"రాయే గుంటా..." తండ్రి పిలుపులో రిక్షా ఎక్కింది.

తల్లొకసారి బావురుమంది. రిక్షా నడుస్తోంది. పైడి తల్లమ్మ గుడి ముందు మల్లి ఒకసారి ఒక కోడి పెట్టని చూసింది. దానికి పసుపూ కుంకుమ రాసి 'అమ్మోరు' కి చూపి పీక పిసుకుతారు. ఎందుకో అది గుర్తుకొచ్చింది.

సందులు తిరిగి రిక్షా వెంకటేశ్వరా లాడ్జి ముందు ఆగింది.

"సువ్వుండే... నే వెళ్ళొస్తాను." తండ్రి మేడ పైనాదికి గబగబా వెళ్ళాడు. పొద్దు గడుస్తుంది. రాలేదు... రాలేదు. వెళ్ళిన తండ్రి ఎందుకురాలేదో తెలీదు. రిక్షా దిగి వెళ్ళబోయింది.

తండ్రి!

తండ్రి చేతికి బేడీలు. ఏం? ఎందువలన? ఎందుచేత? తండ్రి చుట్టూ పోలీసులు. 'ఆ' అనాలని నే చేయాలేదు దే పుడో నేన్నెయ్యలేదు.. ఇవ్వాలో కూడబ్బె నా గుంట పాప్పిగా నే నేయ్య లేదు."

"ముందు స్టేషనికి నడు..." తండ్రి పోలీసు వేనులో కూర్చోబెట్టి తీసికెళ్తుంటే మల్లికి అంత వరకు తండ్రి మీద ఉన్న కోపం, అసహ్యం పోయింది.

దుఃఖం పొంగి 'నాన్నా' అని పిలవబోయి పిలవలేక పోయింది. అక్కణ్ణుంచి ఎలా వచ్చిందో తెలీదు. గుడిసెలో దూరి 'అమ్మా' అని బావురుమంది. అక్కడ తల్లి లేదు. వెనక చూసింది. ముందు చూసింది. మంచం కింద చూసింది. అంతా వెతికింది. లేదు. లేదు. లేదు. రాత్రంతా వెతుకుతూనే ఉంది.

ఉదయం

సూర్యుడి లేత కిరణాల వెల్తురు కొందరి అభాగ్యుల కళ్ళల్లో దట్టమైన చీకటి పొగమేఘల్ని సృష్టించొచ్చు. కొందరికి అంతులేని ఆనందాన్ని, తన్మయతని కల్గించొచ్చు. ఆ కిరణాలు కొందరి కళ్ళల్లో బాధల సూదుల్లా పొడవొచ్చు. ఇంకొందరి అదృష్టవంతుల కళ్ళల్లో పడి బిగేల్మని పసిడి మెరుపులు మెరవచ్చు.

అలా పొడవడానికి ఇలా మెరవడానికి కారణం, నీకూ తెలిసిన కొంతమంది, అది కొందరు పూర్వ జన్మలలో చేసుకున్న పుణ్యమని, కొంతమంది దౌర్భాగ్యుల 'పాప'మని తరతరాలుగా చెప్తుం టారు.

కానీ —

ఆ వేళ ఉదయం మల్లి పందుంపుల్ల పట్టుకుని చెరువు గట్టు మీద దిగాలుగా కూర్చున్నప్పుడు ఆ అమ్మాయి పసి కళ్ళల్లో పడ్డదనేది ఏమిటో, ఎంతటి నిశ్శబ్దో ఏమిటో నీకూ, నాకూ తెలియకపోవచ్చు.

అందంగా విరబూసిన తామరపూల మధ్య మల్లి తల్లి శవం ఉబ్బిపోయి కాలిపోయిన రబ్బరు బొమ్మలా ఉంది. 'పోలమ్మా' అని గుండె బాదుకుంటూ పరుగెత్తి వెళ్ళింది మల్లి.

అలా తండ్రినీ, తల్లినీ పోగొట్టుకుని, ఎక్కడ ఉన్నాడో, ఏం చేస్తున్నాడో తెలీని అన్నయ్యని మర్చిపోయి, ఉన్న ఒక్క తమ్ముడితో బ్రతడానికి ధైర్యం లేక కష్టపడుతున్నప్పుడే చవిచూసిన మల్లి కష్టపడుతూ బ్రతుకుతోంది.

కొన్నాళ్ళు తనూ, తమ్ముడూ పీతయ్య టీ పాకలో బ్రతికారు. తమ్ముడు సర్వరు పని చేస్తే తను గిన్నెలు తోమేది. అలా చాలా ఏళ్ళు పని చేసింది. ఒంటికీ, ఒయసొచ్చింది. శరీరానికి నిగారింపులు కళ్ళకు మెరుపులు రావడంతో ఇద్దరు ముగ్గురు టీ కొచ్చే నీలాంటి నాలాంటి వయసులో ఉన్న కుర్రాళ్ళు ధైర్యంగానూ, ఇన్‌డైరెక్టుగానూ సరసాలాట్టం ప్రారంభించారు. డబ్బు, నగలు రెండూ కళగళ్ళ కళ్ళ మూసుకు పోయి ఉన్న రసికులు డబ్బు పోసి దాన్నిట్టడానికి ప్రయత్నాలు చేశారు.

కానీ మల్లి అందుకు ఒప్పుకోలేదు. లొంగలేదు. పెళ్ళి ఎవడు చేసుకుంటాడు. ఆడదాని వల్ల వచ్చే ఆస్తి, నగలూ, పొలాలూ చూసి పెళ్ళి చేసుకుంటాడు తప్ప ఉత్తినే ఒక పనికి వచ్చిన దాన్ని— అనకోర్ని, అందంగానే ఉండొచ్చు. అందాన్ని కొరుక్కుతింటామా... ఒక్క క్షణం పంచ పాడేస్తే కొరుక్కు తినమంటే తింటాం. కానీ ఉత్తినే ఏ లాభం లేకుండా పెళ్ళి చేసుకోవాలంటే ఎంత కష్టం...

తెలుగు కళామ తల్లి గళానికి వినూత్న హారం

## వా హి నీ ప్ర చు ర ణ లు

అశేషాంధ్ర పాఠకలోకానికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో సమర్పిస్తున్న మా నూతన ప్రచురణలు.

### శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి రచనలు

గానవీణ (ఆంధ్రజ్యోతి వారపత్రిక సీరియల్) రు. 6-50

నగముని విషి రు. 6-50

### యువ రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచనలు

...ంగల్య ఫలం రు. 8-00
నవలా (ప్రియదర్శిని పోటీలో ప్రథమబహుమతి పొందిన నవల)

పర్ణశాల (ఆంధ్రభూమి సీరియలు) రు. 9-00

ఋషి రు. 7-00

నిశ్శబ్దం నీకూ-నాకూ మధ్య (ఆంధ్రప్రభ వారపత్రిక సీరియల్) రు. 7-50

...ఖిట్! కథ అడ్డం తిరిగింది రు. 7-00

### చివుకుల పురుషోత్తం రచనలు

జీవితాదర్శం రు. 9-00

ప్రావృషం రు. 9-00

ఏదిపాపం (త్వరలో) రు. 11-00

### ఆర్. మాధవీలత రచన

ఈతరం మగువ రు. 7-00

### దోనేపూడి రాజారావు రచనలు

జీవనలీల (ప్రభ సీరియల్) రు. 7-00

మబ్బునీడలు (కృష్ణా పత్రిక సీరియల్) రు. 6-00

### యర్రగుంట వరలక్ష్మీదేవి రచన

జీవిత మాధుర్యం (ఆంధ్రపత్రిక సీరియల్) రు. 13-00

### శ్రీమతి గంటి వెంకటరమణ రచనలు

గవర్నెస్ కరుణ (ఆంధ్రపత్రిక సీరియల్) రు. 8-00

హోటల్ కార్నర్ రు. 8-50

...కం మా సేయొద్దు 9-00

### జొన్నలగడ్డ లలితాదేవి రచనలు

సెలక్షన్ రు. 7-00

పి. ఏ. హేమబింద్ రు. 5-00

ముగ్గురు అమ్మాయిలు రు. 7-00

### పి. వి. కృష్ణమూర్తి రచనలు

శిథిల శిల్పం రు. 9-00
(ఆంధ్రప్రభ వారపత్రిక ఉగాది నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందినది)

ఆ తరం కథ రు. 10-00
(నలజగాడి పోటీలో ప్రథమ బహుమతి పొందిన నవల)

స్వర్ణ యుగం రు. 10-00
(ఆంధ్రప్రభ దినపత్రిక సీరియల్)

APDPI చే ఆమోదించబడిన మా బాలసాహిత్యం

### విద్వాన్ దేవరకొండ చిన్నికృష్ణశర్మ రచనలు

మొగలాయి సామ్రాజ్య కథలు 6 భాగాలు 1 సెట్ 22-50

### ఆచార్య రచనలు

శాస్త్రజ్ఞుల జీవితాలు 4 భాగాలు 1 సెట్ రు. 8-50

నోరి రామశర్మ మరియు గాలి మల్లిఖార్జునరావుగార్లచే రచింపబడిన

మనజాతీయనాయకులు 10 భాగాలు 1 సెట్ రు. 35-00

పై పుస్తకాల్లో ఏ మూడింటి మొత్తంలో 2 రూపాయలు తగ్గించి M.O. పంపినా, పోస్టేజీ మేమే భరించి 2రూపాయలకు V.P.P.లో పంపగలము పూర్తి వివరాలకు నేడే సంప్రదించండి

## వా హి నీ ప బ్లి షిం గ్ హౌ స్

మ్యూజియంరోడ్. విజయవాడ-2 ఫోన్ నెం: 73686.

VTS/V/112


రోజూ బాగా టికొట్లో కన్నా ఏదో ఇంటిలో పని చేస్తుంటే బాపు టు దన్న అలో పనో ఏదో ఇంటిలో పని కుదిరింది.

ఆ ఇంట్లో ఆవిడా, ఆయనా, ఒక పిల్లడు. పిల్లణ్ణి ఆడించడం, ఇల్లూ వాకిలీ తుడవడం, ముగ్గులు పెట్టడం, గిన్నెలు తోమటం ఇదీ పని.

కొన్నాళ్ళు బాగానే ఉంది. ఆయన ఉదయం ఎనిమిది గంటలకి ఆఫీసుకి పోతాడు. తమ్ముడికీ, తనకీ తిండీ, పడకా అక్కడే.

ఆవిడ ఎంతో మంచిది. స్వంత చెల్లెల్లా చూసుకునేది. తమ్ముడు బజారు పని చేసేవాడు. ఆయన అర్ధరాత్రికి వచ్చేవాడు. ఆయనకి ఆవిడే వడ్డించేది. అలాగ కొన్నాళ్ళు గడిచాక ఆయనొచ్చే సమయానికి మల్లి కనిపెట్టుకుని కూచుని వడ్డించేది. అప్పటికి అమ్మగారు పడుకుండిపోయేవారు.

ఒకరోజు అలా వడ్డించాక, మర్నాడు అమ్మగారు అంది—"నేను తొమ్మిది దాటితే నిద్రకు ఓర్వలేను మల్లి... బాబు గారొస్తే నువ్వే వడ్డించేయ్..."

"అలాగే నండమ్మ గోరు... అలాగే..."

యథాప్రకారం ఆరోజు రాత్రి పదకొండు గంటలకు అయ్యగారొచ్చారు. లేచి మల్లి కాళ్ళకు నీళ్ళిచ్చి డైనింగ్ టేబిల్ మీద అన్నం వడ్డించి నిల్చుంది.

మల్లి మనసులా స్వచ్ఛంగా, తెల్లగా గదంతటా వెన్నెల్ని విసురుతూంది ట్యూబులైటు. పైన రెక్కలు చాస్తూ ఎగిరే తెల్ల పురుగులా ఫాను తిరుగుతోంది.

మల్లి చేతులు వెనక్కి పెట్టుకుని నిల్చుంది.

"నువ్వు భోంచేశావా మల్లీ." భోంచేస్తూ అడిగారు అయ్యగారు.

మల్లి వూ కొట్టింది. ఆ సమయంలో ఆయన మల్లి వేపు చూశారు. అప్పుడే నిద్ర లేచిన మల్లి ఆయనకు తల్లిలేని పిల్లలా జాలిగా కన్పించిందో లేక ముంగురులు చెదిరి, చెరిగిన కాటుకతో అంతంత పెద్ద కళ్ళతో కనబడిన నిషాయే కన్పించిందో చెప్పలేం కానీ ఆయన మల్లిని తదేకంగా మాత్రం చూశారు. ఆ చూపులో కాంతి లేదు కాని, కామన ఉందో లేదో చెప్పలేం. ఆయన మల్లి గుండెల వేపు చూసి నప్పుడు మాత్రం ఆ విషయం గ్రహించిన మల్లి తల కిందకి దించుకుంది. అప్పుడాయన మల్లిని జాగ్రత్తగా చూశారు.

ఆరోజు అలా జరిగిపోయింది. కాని మల్లి రోజూ వడ్డిస్తూనే ఉంది.

— అది జరిగిన ఆరో రోజున మామూలుగానే వచ్చారు అయ్యగారు. భోంచెయ్యాలే దాయన. తమ్ముడి పక్కన వాడి మీద చెయ్యేస్తూ పడుకోబోయి ఆగిపోయింది. ఎందు కాగిపోయిందో నిమ్మళ్ళడిగితే, అక్కడ తమ్ముడికి బదులు ఇంటాయన ఉన్నడంటారు. కాదులెండి — తమ్ముడే ఉన్నాడు.

కానీ మల్లి ఆగిపోవడానికి కారణం అమ్మగారి గదిలోంచి వినబడిన దెబ్బల శబ్దం ఏడుపూను.

ఇన్నాళ్ళయిన మల్లికి ఈనాడే ఆ ఏడుపు వినబడింది కానీ ఎందుకో గ్రహించ లేకపోయింది.

ఆ రాత్రి మల్లి కళ్ళకు నిద్రరాలేదు. రెండ్రోజులు అమ్మగారు మవునంగా ఉన్నారు. మూడో రోజు అయ్యగారు సాయంత్రమే వచ్చేశారు. వేగిరంగానే భోంచేశారు.

పెద్దవాళ్ళు మాట్లాడుకుంటున్న చోటుకి, చిన్న పిల్లలొచ్చినట్లుగా చీకటి భయం భయంగా వస్తోంది.

మల్లి తమ్ముడికి భోజనం పెట్టేసి తను భోంచేస్తోంది. అమ్మ గారొచ్చారు. ఆవిడొచ్చి మల్లి పక్కనే చనువుగా కూర్చున్నారు

“మల్లీ” అని ఆప్యాయంగా పిల్చారు.

“నువ్వో పని చేసి పెట్టాలి నాకు” అన్నారు. పొంగిపోయింది మల్లి. మల్లికి చాలా ఆనంద వేసింది. మూడ్రోజుల తరవాత అమ్మగారు మళ్ళీ మాట్లాడారు.

“చెప్పండ”ంది.

“చెప్తాను... చెప్తాను...” అడగటం చేతకాకో మరెంచేతో ఆ పని మల్లి చెయ్యలేదని తెల్సి గాభరాగా వెళ్ళిపోయింది.

తొమ్మిది దాటింది.

మల్లి తమ్ముడికి కథేదో చెప్తోంది. అదే సమయంలో అయ్యగారు, అమ్మగారు గదిలో కూర్చున్నారు. అమ్మగారు మంచమ్మీద అయ్యగారు కుర్చీ మీద ఉన్నారు. కుర్చీ కెదురుగా ఉన్న టీపాయ్ మీద క్వార్టర్ (త్రిబులెక్స్‌రమ్, ఒకనాటి అందమైన గ్లాసు, ఆ గ్లాసులో సగం పైగా ద్రవం, ఆ పక్క( జీడిపప్పు, ఆమ్లెట్లూ ఇంకేవేవో ఉన్నాయి.

“నీతో చెప్తాను కాబట్టి నువ్విన్ని ప్రశ్న లేస్తున్నావు. లేకపోతే చెప్పా చెయ్యకుండా చేశా ననుకో. నువ్వేం చేసే దానివి. చెప్పు రామేశ్వరి?” అన్నారాయన. అనేసి ధైర్యానికో మరి దేనికో గ్లాసు ఒక్క వూపున ఎత్తి గడగడా త్రాగేశారు.

“మన్ని నమ్ముకున్న పిల్ల... తప్పేమో...” బెంగగా, భయంగా, బాధగా అన్నారావిడ. త్రాగుడు నవ్వు నవ్వేడాయన.

“పతివ్రత వేషాలేసేస్తారు కానీ వాళ్ళలో ఒక్కరిని నమ్ముకుని ఉన్నోళ్ళు తక్కువ... నీకు తెలీకుండా నేనేదో కంపెనీ దాన్ని తెచ్చుకుని ఏదో చేశా ననుకో... అప్పుడేం చేసేదానివి. అంచేత... దాని విషయం... నేచూసుకుంటా...” అని “పిలు” అన్నాడాయన.

ఆవిడ మరేం మాట్లాడలేదు. కలియుగ సుమతిలా భర్తని సంతోషపరచడానికి నిశ్చయించుకున్నట్లు “మల్లీ” అని పిల్చింది. పిల్చిన మరుక్షణం [illegible] మల్లొచ్చి తలుపు దగ్గర నిలబడింది.

“అయ్యగారు త్రాగుతారని తెలీదు. ఆశ్చర్యంగా” అయ్యగారి వేపు చూస్తూ నిలబడింది.

“అయ్యగారు నీతో ఏదో మాట్లాడతారట..” చాలా నెమ్మదిగా చెప్పి, మల్లిని లోనికి రమ్మని తను బయట కెళ్ళిపోయి, కళ్ళు తుడుచుకుంది.

ఆశ్చర్యపోయింది, అయ్యగారు చెప్పిన మాట విని—“బాబూ” అంది.

అయ్యగారు ఆఖరు గ్లాసు ఎత్తి పోసుకుని, జీడి ముక్కని కొరికి పుసుక్కున నవ్వి, కసుక్కున మల్లి చెయ్యిని పట్టుకున్నారు.

మల్లి విడిపించుకోబోయింది. లాభం లేదు. లాభం లేదు. దుఃఖమొచ్చి ఏడ్చేసింది. అప్పటికే ఆయన చేతులు మెత్తని ఎత్తయిన గుండెల సౌకుమార్యాన్ని చూస్తున్నాయి. ఆయన ముఖం ఆ అమ్మాయి ముచ్చటైన పెదవి మీద ముద్దు కెళ్ళింది. కాళ్ళు ఆ పాప కాళ్ళకు అడ్డంగా ఉన్నాయి.

“అమ్మగారూ...” అంది. అనడం కాదు. కేకేసింది. ఆ కేకలకు, ఆ హడావుడికీ లేచిన మల్లి తమ్ముడు బయట వరండాలో శవంలా పడున్న అమ్మగార్ని చూసి గబుక్కున అయ్యగారి గదిలో కొచ్చాడు.

“అయ్యగారూ... అమ్మగారు పడిపోయారు...” మల్లిని వదిలేసి అయ్యగారు గది బయట కొచ్చారు.

ఆ తరవాత మల్లి అక్కడ పని మానేసింది. అది జరిగిన కొన్నాళ్ళ తరవాత మల్లి కొత్తింట్లో పని చూసుకుంది. ఈ లోపున మల్లికి తల్లి తరఫు దూరం బంధువు గంగడుతో పరిచయమైంది.

గంగడు ఒంటరివాడు. తల్లి పోయిందని తెలిసి వచ్చాడు. పలకరించి అన్ని కబుర్లూ విన్నాక “నా ఇంటికి వచ్చి కూడదటే” అన్నాడు. గంగడుకి పెళ్ళి లేదు. ఆదేదో మిల్లు దగ్గర బస్తాలు మోసే పని. నా అన్న వాళ్ళెవరూ లేరు. మల్లి గంగడితోనే ఉంటూంది.

ఆరోజు ఇదే సమయం పన్లోంచి వచ్చిన గంగడు మల్లితో విషయం అడుగుదామనుకున్నాడు. స్నానం అవీ చేసి బయట నులక మంచమ్మీద కూర్చుని చార్మినార్ సిగరెట్టు ముట్టించి గుండెనిండా పీల్చి సేద దీరి “మల్లీ” అని పిల్చాడు.

“ఏం బావా” అంది.

“ఏం లేదే... నువ్వక్కడ పని మానీ కూడ దటే” అన్నాడు.

“మానేసి...నీ మీద ఆధారపడిపోమంటావా?” అన్నాది.

‘ఆధారపడ్డానెందుకే... ఇద్దరం పనికెళితే... నా కష్టం చాలిద్దరికీ..’

అదే మాట కోసం ఎదురు చూస్తోంది మల్లి. ఇన్ని కష్టాలు నష్టాలు బాధలు గండ్ర గొడ్డళ్ళ దెబ్బలు అన్నీ అనుభవించింది ఈమాట కోసమే, ఈ తోడు కోసమే.

“మరి పెళ్ళి...” అన్నాది.

“పెళ్ళంటే బోలెడంత సొమ్ము అవసరం పడుద్ది... ఎల్లుండు వేంకటేశ్వరస్వామి గుళ్ళో దండలు మార్చుకుంటే సరి...” గంగడుకి నెల చివర్న వాడికి అరవై రూపాయిలూ వస్తాయి. మధ్యలో ఎలాగ? అదే అన్నాడు.

# ధనుర్ ముక్తకాలు



ఫెళ్ళుమన్న శివధనువులా
క్రాంతి శంఖం ధ్వనించెను
తెలుగువారి గుండెల్లో
సంక్రాంతి భావం రవళించెను!

★

నవ్వు పువ్వుల వాన
కురవాలి తెలుగింట
వెలుగు వెన్నెల జల్లు
నవ్వాలి మా ఇంట

★

సరస సౌభాగ్య
సీమంతములు నవ్వ
సంక్రాంతి సంరంభ
సంతోషములు రువ్వ

- ఎల్లోరా

"నాకు ఎల్లుండి జీతం వస్తారు... పది. దాకో, పుస్తెలతాడు కొని..." సిగ్గుపడింది.

— పడుస్తున్న పుల్లికి తల్లి, తండ్రీ అయ్యగారు, అమ్మగారు, అన్నయ్య, పీతయ్య టికొట్టు, తమ్ముడు, పడిన బాధలు అన్నీ గుర్తుకొచ్చాయి. ఇన్నాళ్ళకైనా ఈ కష్టాలు గట్టెక్కుతున్నాయి అనుకుంది. గబగబా ఇంటికెళ్ళి, తమ్ముడికి తిండి పెట్టేసి, బానోస్తే ఉండమను నేను బజారు కెళుతున్నాను అని బయల్దేరింది.

గతం గుర్తుకొచ్చి, పుల్లి కలత చెందినా ఇవాళ మాత్రం పుల్లి ఎంతో హాయిగా, ఆనందంగా, పురివిప్పిన నెమలిలా ఉంది. ఈ సమయంలో అమ్మ ఉంటే ఎంత బావుణ్ణు' అని అనుకుంది. ఆ మీదట సహజంగా కళ్ళు చెమర్చాయి. ఇన్నాళ్ళకి దేవుడు కరుణించాడు?" అని అనుకుంది. ఆ పిదప ఆ అమ్మాయి కళ్ళలో పచ్చటి బంగారు పూల పందిరి. ఆ పందిరి కింద ముత్యాల మంచం. ఆ మంచం మీద అతి సుతిమెత్తని పట్టు పరుపు. పాలనురుగులాంటి దుప్పట్లు చిన్ని, ఒక పక్క మంచి గంధపు సువాసనలు, ఇంకో పక్క మల్లెపూల సౌరభం. జరీచీర కట్టుకుని తను ముసిముసి నవ్వడం, ముసుగు జడ వేసుకుని వయ్యారంగా తను తయారై గుమ్మంలో సిగ్గుపడి ఆగిపోతే తన వరుడు గంగడు కాదు గంగయ్య ఒకటో నెంబరు గ్లాస్కో పంచె కట్టుకుని, సిల్కు లాల్చీ వేసి అంచక్కా కుసుమాల్లా జాలా తన చేయి పట్టుకుని లోనికి తీసుకెళ్ళడం...

ఆ తరవాత ... ఆ తరవాత...

కమ్మటి ఊహాల్లో పుల్లి నడుస్తోంది.

"అంత అదృష్టమా" అనుకుంది. పట్టు చీర కట్టుకోగలదా? బంగారపు పుస్తెలతాడు వేసుకోగలదా? ఎన్నెన్ని జన్మలెత్తాలి? ఎన్నెన్ని పున్నేలు చేసుకోవాలి?" అని కాదా అనుకుంది.

"ఎంతుందో అంతే... ఆశకు అంతులేదు' అనుకుని, ముందు చీర కావాలా, లేక 'రోల్డు గోల్డు పుస్తెలు కొనాలా అనుకుంది. 'చీరే ముందు కొందామనుకుంది.

గంట స్తంభం దాటాక వరుసగా పళ్ళ దుకాణాలు దాటాక, టీ కొట్టు పక్కన ఒక బట్టల షాపుంది. అక్కడ ఏ చీరైనా అగ్రహారాయలు... ఆ మధ్య బజారు కొచ్చినప్పుడు అక్కడకొట్టునీ, అక్కడ వేలాడతీసిన తెల్లటి చీరనీ చూసింది. కొంటే అలాంటిది కొందామనుకుంది. ఆ చీరలో తనెంత బాగుంటుందో ఊహించుకుంది.

అలా ఊహించుకుంటూనే కొట్టు ముందు కెళ్ళి కొట్టు వాణ్ణి అడిగింది. లోన్నించి తెల్లచీర తెచ్చిచ్చాడు వాడు. చకచకం చీర గరుగ్గా ఉంది. అయినా ఆ చీరనే పట్టుచీర పట్టుకున్నట్టుగా పట్టుకుని ముడిసిపోతూ చీర చూసింది. చచ్చినా అగ్రహారాయలకు తగ్గనన్నాడు వాడు. తన కిష్టమైన చీర తీస్కోవా అనుకుంది.

"తగ్గించవా... పోనీ... ఇవ్వు బాబూ..." అని అంది. కొట్టువాడు మ్యాప్ పేపరు కాగితంతో చుట్టాడు..

డబ్బు లివ్వడానికి బొడ్డు తడుముకుంది. వాడి ఎదురుగా చూడడానికి ఇష్టం లేక పక్కకి తిరిగి చీర కుచ్చిళ్ళు దగ్గర చూసుకుంది. డబ్బుల్లేవు చీ చీ. అంగానీ దులపరించి చూ...ది లేవు... లేవు... గాభరా పడింది. కంగారుపడింది. ఏమై పోయాయి. ఎక్కడ పడిపోయాయి. దార్లో పడి పోయాయా లేక...

"ఇప్పుడే వస్తానుండు బాబూ..." దారంటా చూపులు చీల్చుకుని చూస్తూ వెతికింది. లేవు. లేవు. డబ్బులు దొరకలేదు.

అప్పటివరకూ బొండుమల్లిలా ఉన్న పుల్లి, పగలయ్యే సరికి పెంట వీధికి విసిరివేసే వాడిన మల్లెలా అయిపోయింది.

చాలాసేపు వెతికింది. పిచ్చిదాన్లా వెతికింది. అయినా లాభం లేక పోయింది. ఆ పోయినడబ్బులు మరి దొరకవని తెల్సేసరికి పుల్లి గుండెల్లో గింగుర్లు తిరిగిన బాధ. ఆ బాధ కళ్ళల్లో తిప్పిన కన్నీళ్ళు ఆమెకు తోడుగా మిగిలాయి.

2


# లిటిల్ ఫ్లవర్ స్కూల్, ముదినేపల్లి - 521 325

**(గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా)**

**(ఇంగ్లీష్ మీడియం,) స్థాపితం 1968**

★

- ○ నర్సరీనుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన... ... ...
- ○ 5 నుండి 15 సంవత్సరముల బాలబాలికలకు ప్రవేశం... ... ...
- ○ చక్కని హాస్టల్ సౌకర్యములు . ... ... ...
- ○ సంవత్సరమునకు రెండుసార్లు అనగా "జనవరి" "జూన్" నెలలలో అడ్మిషన్లు .... ....
- ○ ఇంతవరకు మేము వరుసగా 7 సంవత్సరముల నుండి 7, 10 తరగతుల పరీక్షలకు పంపించిన విద్యార్థులు నూటికి నూరుమంది కృతార్థులు.

**B.S.S.S. ప్రసాద రావు B.A., B.Ed.,**

ప్రిన్సిపాల్.

"చినబాబంటే మీకు తెలియక పోవచ్చు. పోనీ కృష్ణా బాబంటే తెల్సా. తెలీదా. పోనీ ఇలా అనుకోండి. చినబాబంటే యువరాజన్నమాట. త్వరలో జిల్లాగా ఎదిగే ఆ వూర్లో ఆయనకు పెద్ద మూడంతస్తుల భవనం, బజార్లో బట్టల షాపులు, వూరు చివర ఖరీదైన హోటేలు, ఇవన్నీ ఆ బాబువే... ఆ బాబుయ అంటే పెద్దబాబువే అనుకోండి. పెద్ద బాబంటే చిన్న బాబు గారి తండ్రిగారు. అంచేత ఆయన తరవాత ఇవన్నీ ఎవరిది—చినబాబుదే.

అంచేత చినబాబుని పెద్ద పట్నంలో ఎట్టి పెద్ద చదువు చదివిత్తున్నాడు. ఆ బాబుకు చదు వక్కర్లేదు. అయినా సరదాకి చదువుతున్నాడు... అని అంటాడు చినబాబుని చిన్నప్పటి నుంచీ ఎరిగి, వాళ్ళుప్పు తిన్న తింటున్న ఇంటి బంట్రోతు.

చినబాబుకి ఈ సంవత్సరంతో డిగ్రీ అయిపోద్ది. డిగ్రీ అయిపోయిన చినబాబు ఏమైనా చెయ్యొచ్చు. బస్సు కొనొచ్చు. బజార్లో ఇంకో రెండు వైన్‌షాప్‌లు తెరవచ్చు. చూసుకోడానికి తీరికుంటే సినిమా హాలు కట్టించొచ్చు. ప్రజా సేవ చెయ్యాలని సరదా ఉంటే, కనీసం ఒక సంవత్సరం అధికారంలో ఉండే పార్టీ టిక్కెట్ తీసుకొని ఎం. ఎల్. ఏ. గా నిలబడొచ్చు. ఇంకేమైనా చెయ్యొచ్చు.

—కానీ డిగ్రీ అయిపోగానే నీలాగ నాలాగ, జిల్లా పరిషత్తులంట, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలంట తిరగక్కర్లేదు.

చినబాబుకి డిగ్రీ ఏమీ ఇవ్వదు. కానీ చిన బాబే డిగ్రీకి తద్వారా యూనివర్శిటీకి అందాన్ని ఆనందాన్ని ఇస్తున్నాడు.

—ఇప్పుడు చినబాబు గదిలో అతనొక్కడే సోఫామీద కూర్చుని ప్లేబోయ్ మేగజైన్ చూస్తున్నాడు. ఆ మేగజైన్ కూడా తీరిగ్గా సర్దాగా, హాయిగా, కాలక్షేపానికి చూడటం లేదు. అతని ముఖం ఇవాళ రోజంత కళగా లేదు. నిత్యం హడావుడిగా ఉండే అతని గది ఇవాళ నిశ్శబ్దంగా ఆపరేషను థియేటర్లా ఉంది.

దానిక్కారణం లేకపోలేదు.

అంచేతే చినబాబుకి డాడీ మీద ఒక్కసారి కోపం చ్చింది. ఫ్రెండ్స్ మీద కూడా కోపం వచ్చింది. ఆ సమయంలో ఎవరైనా అక్కడుంటే వాళ్ళని చితక తందామనిపించింది. కానీ ఎవరూ అక్కడ లేరు.

నీలం రంగు పూసుకున్న ఆ గది గోడలు ఆ సమయంలో అతన్ని భయపెస్తున్నట్టుగా ఉన్నాయి. గదికి నాలుగు గోడల వేపు నాలుగు రకాల పాశ్చాత్య సుందరీమణుల ఫోటోలు ఎంచక్కా అమర్చబడి ఉన్నాయి.

ఆ అమరింపు చూస్తే తరతరాల చినబాబు వంశం రసికత ఇట్టే తెలుస్తుంది. బొమ్మల వేపు చూస్తూ కూర్చున్న చినబాబుకి బజారు కెళ్ళాలని బుద్ధి పుట్టింది. ఫ్రెండ్స్ ఎవ రైనా వస్తారేమోనని చూశాడు. రారని తెలి సింది.

"వెధవలు వాళ్ళని నమ్మకూడదు..." అను కున్నాడు.

"డబ్బుంటే తన చుట్టూ తిరుగుతారు.. లేక పోతే కనబడ్రు... అంచేత రేపట్నుంచి వాళ్ళని తన పొలిమేరల్లోకి రానివ్వకూడదు..." అనుకున్నాడు.

అంచేతే తండ్రి మీద విపరీతమైన కోపం వచ్చింది. పంపిస్తానన్న సమయానికి డబ్బు పంపించలేదు. తను వారం క్రితం వచ్చినప్పుడు అయిదు వందలు తెచ్చుకున్నాడు... ఆఫ్టరాల్ ఐదొందలు... ఈ చేత్తో ఖర్చు పెడితే ఆ చేత్తో ఎగిరిపోతాయి. ఇవాళ్టికి ఒక్క రూపాయి మిగిలింది. తన వూరు వెళ్దామంటే రెండు రూపాయలు టిక్కెట్టు. రెండు రూపాయలు లేవు. ఛీ సిగ్గుచేటు. లక్షాధికారి కొడుకు చేతిలో రెండు రూపాయలు లేవు. అంచేతే తెలిసిన వాళ్ళనెవర్నైనా అడుగుదామంటే సిగ్గుగా ఉంది.

"రేపాదివారం ఐదొందలు పంపిస్తాను" అన్నాడు డాడీ. ఏదీ ఆ పది గంటలు దాటింది. ఇక్కడ తను ఎంత బాధ పడతాడో ఆలోచించక్కర్లేదా? నువ్వు రావద్దు, అని కూడా అన్నారు. ప్రతీ ఆదివారం తను వెళ్ళి డబ్బు తెచ్చుకునేవాడు ఈ వారం డాడీ రావద్దన్నారు. చెయ్యొద్దన్న పని చేస్తే డాడీకి మహా చెడ్డ కోపం.

అంచేతే ఉండిపోయాడు.

పదకొండయింది. పన్నెండయింది. డబ్బులు రాలేదు. చినబాబు తన కోపాన్ని టీ పాయ్ మీద ఏష్ ట్రే విసిరి కొట్టడంలోనూ, క్లాసు పుస్తకాలు చిందర వందర చెయ్యడంలోనూ చూపెట్టాడు.

ఇవాళ తన జీవితంలో మరచిపోలేని రోజు డబ్బుల్లేని రోజు.

విసురుగా సిగరెట్టు పేకెట్టు తీసివిప్పాడు.

లేవు.

ఎప్పుడూ రూంలో మూడు నాలుగు పేకెట్ల రెడ్ ఫిల్స్ ఉండేవి. అలాంటిది ఇవాళ ఒక్కటి— ఒక్క సిగరెట్టు లేదు. అంచేతే చినబాబుకి భోంచెయ్యాలని కూడా అనిపించలేదు.

దానికి తోడు బయట మబ్బు.

వాతావరణం ప్రశాంతంగా ఉంది. అప్పటి వరకూ పగలబడి కాసిన ఎండ ఎవరో పొమ్మంటే పోయినట్టుగా గమ్మత్తుగా పోయి, మెత్తని హాయినిచ్చే గాలిని పంపించింది.

డబ్బులున్నరోజు ఇదే సమయంలో అయితే చినబాబు రెండు బీరు బాటిల్స్ తెప్పించుకుని తాగి రమ్యంగా ముసుగేసుకుని పడుకుణ్ణు.

కానీ ఇవేళ దరిద్రం. ఇలా వెంటాడి, సంతోషన్ని మింగేసి దిగుల్ని కక్కి చేత కానీ లేనివాణ్ణి చేసింది.

—అంచేత రూంలో ఒక్క క్షణం నిలబడ లేక పోయాడు. గంట స్తంభం వరకూ వెళ్ళాలని పించింది.

—బయట వాతావరణం చాలా బావుంది.

అప్పుడే ఆమ్మాయిల కాలేజీ హాస్టలులో ఉండే అమ్మాయిలు సిన్మాకు బయల్దేరినట్టున్నారు. అమ్మాయిలు రోడ్డు మీద సీతాకోక చిలకల్లా

## ఆమె జాడలు

మధుపాత్రము
నా ముందు ఉంచు సాకీ
ఎత్తడానికి లేదు శక్తి నా చేతుల్లో
తారాడుచున్నది కోరిక కళ్ళల్లో.

పూసిన అత్తరులలో
తురిమిన సన్నజాజుల తో
సినిమాలో సన్న దాటి వెడలింది
పొంచి సౌదామినివలె వెడలింది.

సంభాషణలో
ఆడక ఆడక ఒక మాట పలికింది
నా ఉల్లపు వింగిలో
కలస్వన విద్యుత్ మెరిసింద్.

ఆగి ఆగి, ఆప ఆపి
ఆమె నవ్వింది
అరుణ కపోలాలే ఉప్పొంగాయి
అసిత నయనాలే మెరసినాయి.

ముఖ సౌందర్యం కన్న
ఆమె తీయని మాటల తీరే
నడకల విలాసాలే
నా హృదయాన్ని బంధించాయి
గోరువంకలు, హంసలు గోచరించాయి.

శిరోజాల ముడి వేసి
కబరిని చుట్టింది
తప్పించుకొన్న ముంగురుల జంట
చెక్కిళ్ళపై ఆడుచు
కన్నుల వంక కొంటెగా చూసింది.

దీపాన్ని ఆర్పినాను
చిర దుప్పటి కన్నుల మాయలేదు
ఆమె జ్ఞాపకాని కొప్పింది
ఆ తలపు పడసలే
చింతా సాగరములో తేలాను.

ఆమె రంగు రంగుల చీరతో
వంగి సంక్రాంతి ముగ్గులు పెట్టింది
సూర్యోదయ కాంతితో
తనువు తాల్చిన ఇంద్రధనువై
వెలిగి ముద్దుగొల్పింది

జరా హేమంతమున
విగత వసంత స్మరణలు
నీహార అవగుంఠనము తాల్చి
సైగలతో పిలుస్తున్నాయి.

వెన్నెల రాత్రి
పిల్లనగ్రోవి పాట పిలుపులు
ప్రేమ నివాళులై ఆమె
తన పడుచు ఒంటరితనాన్ని తెగడింది
మూగ వీణను తన్నింది.

-బెజవాడ గోపాలరెడ్డి

దివ్య స్మృతి



అమరజ్యోతి
స్వర్గీయ శ్రీమతి యం. వెంకట సుబ్బమ్మ
జననం: 16-7-1935
మరణం: 15-1-1971
అష్టమసాంవత్సరికపుణ్యతిథి: 15-1-1'80

కోటి జ్యోతుల ప్రకాశంలో కలలో ప్రవేశించావు. మా హృదయ వీణలు మీటి మా ... పోయావు. నీ ప్రేమాను ...లో మమ్ము మురిపించావు. మేము కళ్ళు తెరచేలోగా నీవు అమృత స్నానం చేసుకున్నావు. నీ విలత క్షణ క్షణం విషాదమే అయినా — నీ ఆశీస్సులు మాకు సదా వుండాలని కోరుకున్న

నీ భర్త
డాక్టర్ యం. రాధాకృష్ణ
కర్నాలవీధి, తిరుపతి

నీ చిరంజీవులు:— యం. విజయకుమార్
అజయ్‌కుమార్, నందకుమార్, కుమారి శైలజ

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
నయమవుతుంది



హ్యూలెట్స్
మిక్చర్

ఉన్నారు. పూలగుత్తుల్లా అమ్మాయిలు రోడ్డు మీద నడుస్తుంటే, ముక్కు మూసుకుని తపస్సు చేసుకుందామని అడవికి బయల్దేరిన వాడికైనా ఒక్కక్షణం ఇక్కడాగి చూద్దామనిపిస్తుంది.

సుబ్రహ్మణ్య విలాస్ పక్కన తెరిచిన కిళ్ళీ బడ్డీ వాడి దగ్గర సిగరెట్టు తీసుకొని వెలిగించి, రెండు దమ్ములు లాగి చూస్తూ నిలబడ్డాడు.

ఒక్క క్షణం నిలవ బుద్ధి కాలేదు.

ఇంతకు పూర్వమైతే గంటల కొద్దీ ఏదో పోగొట్టుకుని వెతుకుతున్న వాళ్ళా అమ్మాయిల వేపు కళ్ళూ, ఒళ్ళూ వదిలేసి, మిత్రులతో కలిసి జోక్స్ వేసుకుంటూ చూసి ఆనందించేవాడు.

కానీ ఇవేళ —

ఒక్క క్షణం నిలవబుద్ధి కాలేదు.

షరఫ్‌ఖానా వీధిలోంచి, గుజరాత వారిల్లు దాటుకుని నడుస్తున్నాడు. ఆ రోజు సంతలా ఉంది. పశువులు. మనుషులు ప్రిన్స్ ఆఫ్‌వేల్స్' మార్కెటు హడావుడిగా అమ్మవారి పండుగలా ఉంది.

ఎదురుగా గంట స్తంభం జానపద సినిమాలో బాబూ భాయ్ మిస్త్రీ తీసిన ఒంటి కన్ను రాక్షసుడిలాగా ఉంది.

రకరకాల మనుషులు.

పల్లెటూరి అమాయకమైన ముఖాల్లు. కిళ్ళీ బడ్డీ దగ్గర నిలబడి చుట్టూ చూస్తున్నాడు. అక్కడ వేలాడదీసిన పత్రికల అట్ట మీద బొమ్మలు బాగున్నాయి. ఒక పత్రిక అట్టమీద ఆడ బొమ్మ బహు 'అకలి'గా ఉంది. ఆ బొమ్మ ఒంటిమీద దాదాపు బట్టల్లేవు. అందుకు సిగ్గు లేనట్లుగా ఆమెడ తన రెండు చేతులనూ చాస్తూ ఎవర్నో పిలుస్తూంది. ఆ భంగిమను తదేకంగా చూస్తున్నాడు చినబాబు.

మామూలైతే ఆ పుస్తకాన్ని వెంటనే కొని ఆ [illegible] కత్తిరించి రూంలో పెట్టేవాడు. కానీ ఇవాళ అలాక్కాదు.

మనసు ఇంకా [illegible].

అక్కడ ఒక్క క్షణం ఉండాలని పించలేదు. ముందుకి నడిచాడు.

బట్టల షాపులు, పళ్ళ షాపులు అవి దాటితే [illegible] మామిడితాండ్ర షాపులు... ఆ తరవాత వైన్ షాపులు.. చూస్తూ నడుస్తున్నాడు. మనిషి దగ్గర డబ్బు లేనప్పుడు కోరికలు పుడతాయి.

—వైన్‌షాపు ముందర ఒక పెద్ద బొమ్మ గీయబడి ఉంది. ఆ బొమ్మ గ్రీకు వీరుడిది. ఆర్ట్ చాలా బాగుంది. ఆ గ్రీకు వీరుడి చేతిలో అందంగా మెరుస్తూ కళ్యాణి బీర్ బాటిల్..

"బీర్ తాగితే బావుణ్ణు... కల్యాణి బావుంటుంది. కొబ్బరి నీళ్ళల్లా రుచ్చుగా ఉంటుంది..." ముందుకి నడవాలని పించలేదు. రూంకెళ్ళి పడుకోవాలి. సాయంత్రంలోగా డబ్బులు రాకపోతే అప్పుడు ఆలోచించాలి. అనుకొని వెనక్కి తిరిగాడు.

—నడుస్తూ, నడుస్తూ వెనక్కి తిరిగాడు చినబాబు.

ఒక్కసారి తన కళ్ళు మెరిసాయి. ఒక్కసారి

**భద్రంగా దాచుకోదలచిన ప్రతి పుస్తకం కనీసం విలువైనదైనా అయి ఉంటుంది, లేదా అందులో విలువైన విషయాలైనా ఉండి ఉంటాయి.**

— హెన్రీ [illegible]

అతను ఆనందంతో పొంగిపోయాడు. దాని కారణం ఆ సమయంలో అతనికి వాళ్ళ డాడీ కని పించాలనుకుంటున్నారా? లేక అతని స్నేహితు లెవరైనా కన్పించి పలకరించారనుకుంటున్నారా? అదేమీ కాదు...

మురికి కాలవ పక్క, రాయి కింద ఎవరో పెట్టినట్టుగా రెపరెప లాడుతూ పది రూపాయలు.

కళ్ళు చిట్లించుకుని మరొకసారి చూశాడు. అవును నిజంగా పది రూపాయలు అటూ ఇటూ చూసి వంగి గబుక్కున అందుకుని చూశాడు.

లక్షాధికారి కొడుకు ఎప్పుడూ చూడని వాడిలా ఆ పది రూపాయల్ని చూసి, అతనికి డబ్బు విలువ తెలిసిందో లేక, అకస్మాత్తుగా దొరికినందుకు పట్టలేని సంతోషమో ఒక్కసారి ఆ కాగితాన్ని ముద్దు పెట్టుకున్నాడు.

అతనికి ఏం చెయ్యాలో తోచలేదు.

ఒక్కక్షణం సినిమా కెళ్దామని పించింది. ఇంటి కెళ్దామనిపించింది. కిళ్ళీ బడ్డీలో ఆ పుస్తకం కొని అందులో బోసి బొమ్మల్ని చూద్దామని పించింది. తాండ్ర కొనుక్కుని తిందామనిపించింది. ఇంకేవేవో తిందామని అనిపించింది.

—అతనేం చేశాడో వెంటనే మనకు తెలీదుగాని ఒక అరగంట తరవాత చినబాబు రూంలో చిన బాబు కూర్చుని ఉన్నాడు.

అతని ఎదురుగా బల్లమీద కల్యాణి బీర్ మెరుస్తూంది. నాజూకైనా అమ్మాయిలాంటి సన్నటి మూతి గల గ్లాసులో నిండుగా ప్రవహించిన బాబులా సంతృప్తిగా ఉంది. ఆ పక్క బల్లమీద జీడిపప్పు, కారపు బజ్జీలు.

చినబాబు మనసిప్పుడు చాలా ప్రశాంతంగా ఉంది. నెమ్మదిగా గ్లాసెత్తి, సగం తాగి, గ్లాసుని టేబిల్ మీద ఉంచి జీడిపప్పు ముక్కని పైకి ఎగరేసి నోటితో ఉల్లాసంగా అందుకుంటున్నాడు.

— ఆ ఆనందం క్షణికమని మీకూ నాకూ అందరికీ తెల్సు. కానీ కానీ లేనప్పుడు అకస్మాత్తుగా దొరికిన డబ్బుతో అనుభవించిన ఆనందం గొప్పదనే అభిప్రాయం చినబాబు లాంటి వాళ్ళు కుండొచ్చు.

కానీ చినబాబు గొంతులోకెళుతున్న ద్రవంతో ఒక పేదరాలి గంపెడు ఆశలు గమ్మత్తైన ఊహలు, కూలిపోయిన ఆనంద బృందావనాలు, కాలిన కలలు, తాజా రోజా రేకుల్లా మెరిసే మధురస్మృతులు ఉన్నాయని అతనికి తెలియజేయడం ఎలా? ఎలా?

క్యాన్ యు టెల్ ది ఆన్సర్ టు మై క్వశ్చన్ డియర్ టేల్. ★